# స్లీపర్ బస్సుల్లోనే ఎక్కువ అగ్ని ప్రమాదాలు

- అవసరమైతే రద్దు చేస్తాం : మంత్రి మండిపల్లి
- 300 కి.మీ దాటితే ఇద్దరు డ్రైవర్లు



**టీ మీడియా ఏప్రిల్, 7, అమరావతి బ్యూరో :**
ప్రజా రవాణా వాహనాల్లో ప్రమాదాల నివారణకు ఇకపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రమాదాల కారణాలను విశ్లేషించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. చట్టాలను అడ్డం పెట్టుకుని తప్పులు చేసే ప్రైవేటు ట్రావెల్స్?పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా రవాణా బస్సుల్లో ప్రమాదాల నివారణపై హోంమంత్రి వంగలపూడి అనిత, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

**స్పీడ్‌గన్‌లు ఏర్పాటుకు 40 కోట్లు**
రవాణా, పోలీస్, ఫైర్?సేఫ్టీ అధికారులతో సమావేశమై బస్సుల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు మార్గనిర్దేశం చేశారు. స్లీపర్ బస్సుల వల్లే ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతుండటంతో స్లీపర్ బస్సులను రద్దు చేయాలని కేంద్రానికి లేఖ రాసినట్లు మంత్రి తెలిపారు. భవిష్యత్తులో అవసరమైతే తప్పకుండా స్లీపర్ బస్సులను రద్దు చేస్తామని అన్నారు. అతివేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా జాతీయ రాష్ట్ర రహదారులపై స్పీడ్?గన్?లు ఏర్పాటు చేసేందుకు రూ.40 కోట్లు నిధులు కేటాయించామని, త్వరలో టెండర్లు పిలువనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**ఇతర రాష్ట్ర వాహనాలే ఎక్కువ :**
కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చితే రాష్ట్రంలో టాక్సేషన్ ఎక్కువగా ఉందని మంత్రి రాం ప్రసాద్ రెడ్డి అన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వాహనాలు ఎక్కువగా తిరుగుతున్నాయన్నారు. త్వరలో రాష్ట్రంలో తిరిగే బస్సుల్లో సీట్లపై విధించే పన్నును తగ్గించేలా చర్యలు తీసుకుంటామన్నారు. 300 కిలోమీటర్ల పైనా నడిచే బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లను తప్పక నియమించేలా చర్యలు ఉంటాయన్నారు. బస్సులు కచ్చితంగా నిర్ణీత సమయవేళలు పాటించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. బస్సులు సమయ పాలన పాటించకుండా అతివేగంగా వెళ్తే అలాంటి వాటిని నగర శివారులోని నిలిపివేసేలా చర్యలు చేపడతామన్నారు. కర్నూలు, మార్కాపురం, మారేడుమిల్లిలో ట్రావెల్స్? ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణమని మంత్రి రాం ప్రసాద్? రెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

**ప్రైవేట్ ట్రావెల్స్? ప్రమాదాలు**
గత నెల మార్కాపురం జిల్లా రాయవరం వద్ద ఒక ప్రైవేట్? బస్సు లారీని ఢీకొని దగ్ధం అయిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంతో 14 మంది ప్రాణాలను కోల్పోయారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతైంది. సెల్ఫ్ మోటార్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ట్రావెల్స్ బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం నుంచి అందరూ క్షేమంగా బయటపడ్డారు. గత డిసెంబర్?లో చింతూరు – మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ప్రైవేట్? బస్సు అదుపుతప్పి కొండ అంచులో ఎత్తుగా ఉన్న ప్రాంతాన్ని ఢీకొట్టి రోడ్డు పక్కనున్న లోయ వైపు దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది దుర్మరణం చెందారు. ఇలా ఎన్నో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వీటన్నిటి దృష్ట్యా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.



## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**టి మీడియా, ఏప్రిల్ 7,ధర్మపురి:**
ధర్మపురి పట్టణంలోని స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మపురి కోర్టు న్యాయమూర్తి శ్రీమతి యేగి జానకి హాజరై, నూతనంగా ఎన్నికైన ప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించారు.బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించి, బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు: బందెల రమేష్,ప్రధాన కార్యదర్శి: రామడుగు రాజేష్,ఉపాధ్యక్షులు: మామిడాల శ్రీకాంత్ కుమార్,జాయింట్ సెక్రటరీ: ఒరగంటి చంద్రశేఖర్,కలమడుగు కీర్తిఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ.. న్యాయవాదుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని,కోర్టు విధుల నిర్వహణలో పూర్తి సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ధర్మపురి కోర్టుకు చెందిన న్యాయవాదులు హాజరయ్యారు.ఎన్నికల అధికారులుగా గూడ జితేందర్ రెడ్డి,కస్తూరి శరత్ వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి తోటి న్యాయవాదులు,కోర్టు సిబ్బంది ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## హామీలకు విలువలేదు,న పనిని గుర్తించే యోగ్యత లేదు

- బారాస వనపర్తి జిల్లా ప్రతినిధివాకిటి శ్రీధర్



**టీ మీడియా, ఏప్రిల్ 7, వనపర్తి బ్యూరో :**
పెద్దమందడి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి తరపున విలేకరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ సాగునీటి అంశంపై మా పాలనలో ముందు చూపుతో అందరి అవసరాల కోసం ఏదుల రిజర్వాయర్ ను నిర్మాణం చేపట్టి తుది దశ లో ప్రజలకు అందించే మా సమయంలో కొత్త ప్రభుత్వం రావడం మా ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని పక్కనే ఉన్న గొల్లపల్లి చిర్కపల్లి ప్రతిపాదనలు చేయడం దానికి అక్కడ ఉన్న రైతులు అభ్యంతరాలు తెలుపుతూ అఖిలపక్ష పోరాట సమితి సమక్షంలో గత 99 రోజుల నుంచి నిరసన దీక్షలను చేస్తుంటే కనీసం ప్రభుత్వంలో ఉన్న పాలకులు, అధికారులు కూడ పెడచెవిన పెట్టడం విడ్డూరంగా ఉందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. అడగకుండానే అమలు చేసిన ఘనత కెసిఆర్ కు ఉంటుందని ఆయన కొనియాడారు. ప్రస్తుతం కష్టకాలంలో ఉన్న గొల్లపల్లి, చీర్కపల్లి రైతుల కోసం మేము స్వచ్ఛందంగా వారికి సంఘీభావం భావం తెలుపుట కోసం ప్రతి గ్రామంలో నుండి భారీ ఎత్తున తరలి రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎక్కడ రైతులకు సమస్యలు వచ్చిన పార్టీ తరపున వారికి అండదండలుగా ఉంటూ పార్టీ పెద్దల ఆదేశాల మేరకు పనిచేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, పి జగదీశ్వర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్, కుమార్ యాదవ్, నాగేంద్ర యాదవ్, జగన్మోహన్ రెడ్డి, ఎం వెంకట్ రెడ్డి, సుంచరమౌని రాములు, గ్రామ అధ్యక్షుడు సేనాపతి, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి మరో ముగ్గురికిపునర్జన్మ

- కన్నీటిలోనూ గొప్ప నిర్ణయం



**టి మీడియా,ఏప్రిల్ 7,ఎండపల్లి:**
తమ వారు శాశ్వతంగా దూరమయ్యారనే వేదన ఒకవైపు.. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయామన్న ఆవేదన మరోవైపు.. కానీ, ఆ గుండె కోతలోనూ ఆ కుటుంబం తీసుకున్న ఒక సాహసోపేత నిర్ణయం ముగ్గురి జీవితాల్లో వెలుగులు నింపింది. రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలను దానం చేసి,మానవత్వానికి నిలువుటద్దంగా నిలిచారు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మాసిపెద్ది నారాయణరావు కుటుంబ సభ్యులు.కొత్తపేట గ్రామానికి చెందిన మాసిపెద్ది నారాయణరావు ఈ నెల 2వ తేదీ గురువారం సాయంత్రం తన నివాసం నుండి పొలానికి వెళ్తుండగా,అంబారీపేట స్టేజి వద్ద వేగంగా వచ్చిన ఒక కారు ఆయన్ను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు.వైద్యులు శాయశక్తులా ప్రయత్నించినప్పటికీ, మంగళవారం తెల్లవారుజామున నారాయణరావు పరిస్థితి విషమించి 'బ్రెయిన్ డెడ్' అయినట్లు వైద్యులు నిర్ధారించారు.కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ ఇల్లు విషాదంలో మునిగిపోయింది. అయితే,ఆ పుట్టెడు దుఃఖంలోనూ నారాయణరావు భార్య రాణి,కుమారులు రఘుపతిరావు,రాకేష్ రావు అత్యంత మానవీయమైన నిర్ణయం తీసుకున్నారు. “మా నాన్న భౌతికంగా మాకు దూరమైనా,ఆయన అవయవాల ద్వారా మరికొందరిలో ప్రాణమై నిలవాలి” అని వారు ఆకాంక్షించారు.కుటుంబ సభ్యుల అంగీకారంతో వెంటనే 'జీవన్ దాన్' సంస్థ ప్రతినిధులను సంప్రదించారు.అక్కడి నుండి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి, అవయవాలను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. వైద్య నిపుణులు నారాయణరావు శరీరం నుండి రెండు కిడ్నీలు,ఒక లివర్‌ను సేకరించారు. వీటిని అత్యవసర స్థితిలో ఉన్న ముగ్గురు రోగులకు అమర్చి,వారికి పునర్జన్మను ప్రసాదించనున్నారు. ఆదర్శంగా నిలిచిన ఆ కుటుంబం: “ప్రమాదం మా కుటుంబంలో చీకటి నింపినా,మరో మూడు కుటుంబాల్లో వెలుగు నింపాలన్నదే మా ఆశ” అని మృతుని కుమారులు కన్నీటి పర్యంతమయ్యారు.పుట్టెడు దుఃఖంలోనూ అవయవదానానికి ముందుకు వచ్చిన నారాయణరావు కుటుంబాన్ని గ్రామస్థులు, వైద్యులు,సామాజిక కార్యకర్తలు వేనోళ్ల కొనియాడుతున్నారు. వారి త్యాగం సమాజానికి ఆదర్శమని,అవయవదానంపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెంచేలా ఉందని పలువురు ప్రశంసించారు.



## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, ఏప్రిల్ 7, ఆత్మకూర్:**
భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈ రోజు ఆత్మకూర్ మున్సిపల్ లో స్వర్గీయ డాక్టర్ భీచుపల్లి గౌడ్ చౌక్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన జెండా కట్ట వద్ద ఆత్మకూర్ మున్సిపల్ అధ్యక్షులు మండ్ల సురేష్ జెండా ఎగరవేశారు.మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ 6 కేవలం బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం మాత్రమే కాదు, దేశభక్తి, సేవాభావం, ప్రజల పట్ల నిబద్ధతతో ప్రారంభమైన గొప్ప ప్రయాణానికి నాంది అని తెలిపారు .జిల్లా నాయకులు శివశంకర్ గారు మాట్లాడుతూ 1980లో స్థాపించబడినప్పటి నుంచి, భారతీయ జనతా పార్టీ అభివృద్ధి, మంచి పాలన, ప్రతి పౌరుడి సంక్షేమం కోసం దృఢంగా నిలబడి పనిచేస్తోందని , మనమందరం ఐక్యంగా నిలబడి, నిబద్ధతతో ముందుకు సాగుతూ, మన దేశాన్ని మరింత బలంగా తీర్చిదిద్దుకుందాం. అలాగే రానున్న రోజులలో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ , మున్సిపల్ కౌన్సిలర్స్ లలితరాజు , పుల్లరి భరత్ , జిందే జ్యోతి శ్రీనివాస్ , మాజి కౌన్సిలర్ అశ్విన్ కుమార్ , మహేశ్వరి శ్రీనివాసులు , జిల్లా నాయకులు ఆనంద్ , ఆంజనేయులు ,ప్రధాన కార్యదర్శులు సమ్మద్ , చంద్రశేఖర్ , భూత్ అధ్యక్షులు శ్యామ్ కుమార్ , రాఘవేందర్ రెడ్డి , బాలస్వామి , నరేందర్ , రవీంద్ర , శివశంకర్, దండు రవి , బీజేవైఎం అధ్యక్షులు శ్యామ్ కుమార్ , సీనియర్ నాయకులు జిందే శ్రీనివాసులు , మెడికల్ నరేందర్ , నరసింహ , విష్ణు వర్ధన్ రెడ్డి , హేమలత బాలకృష్ణ, నవీన్ , ఆదర్శ్ , బాలకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## పేదలకు 'రాజనర్సింహ' భరోసా

- టేక్మాల్‌లో రూ. 16.87 లక్షల పంపిణీ



**టీ మీడియా ఏప్రిల్, 7, టేక్మాల్ ప్రతినిధి:**
అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అండగా నిలుస్తున్నారు. అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల కేంద్రంలో మంత్రి ఆదేశాల మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 42 మంది లబ్ధిదారులకు రూ. 16,87,000/- విలువైన చెక్కులను స్థానిక నాయకులు మరియు అధికారులు అందజేశారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంఈ కార్యక్రమానికి టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్ అధ్యక్షత వహించగా, తహసీల్దార్ తులసీరామ్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే మంత్రి లక్ష్యమని పేర్కొన్నారు. వైద్య ఖర్చుల కోసం అప్పుల పాలైన కుటుంబాలకు ఈ సాయం ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు.ఈ పంపిణీ కార్యక్రమంలో, డిసిసి ప్రధాన కార్యదర్శి ఆశల సాగర్, జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు సుబేదార్ మాని కిషన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజేష్ గౌడ్, సంగమేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, పులి సత్యం, విట్టల్ గౌడ్, మోహన్ సార్ మరియు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.తమకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కంటి శిబిరాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు



**టీ మీడియా, ఏప్రిల్ 7, పెబ్బేరు :**
మంగళవారం పెబ్బేరు పట్టణంలో మిషన్ దృష్టి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మధుమేహ డయాబెటిస్ వ్యాధిగ్రస్తులలో కంటి సమస్యలను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించేందుకు ఉద్దేశించిన మిషన్ దృష్టి కార్యక్రమం పెబ్బేరు మున్సిపాలిటీలో ఏర్పాటు చేశారు రెండో వార్డులోని సబ్ సెంటర్ (బి) అంగన్వాడిలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి కౌన్సిలర్లు పర్వీన్ షకీల్ తాటికొండ కృష్ణ వైద్య శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు.

## గడప గడపకు పోలీసు సేవలు



**టీ మీడియా ,ఏప్రిల్ 7 ,ఆత్మకూర్:**
వనపర్తి ఎస్పీ సునీత రెడ్డి ఆదేశాల మేరకు సంఘటన స్థలంలోనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసే సౌకర్యం, హత్య, అత్యాచారం, దోపిడీ వంటి సీరియస్ నేరాల్లో తక్షణ స్పందన ఉంటుందనిమహిళలు, వృద్ధులు, గ్రామీణ ప్రజలకు మరింత ఉపయోగపడుతుందనిప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో సీరియస్ నేరాలలో 'ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్' విధానాన్ని అమలు చేస్తున్నాము. ఈ సందర్భంగా ఆత్మకూరు సిఐ శివకుమార్ మాట్లాడుతూ ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని ఆత్మకూరు, అమరచింత, మదనాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు “ఆన్‌సైట్ ఎఫ్‌ఐఆర్ (ఆన్-సైట్ ఎఫ్‌ఐఆర్ / డోర్ స్టెప్ ఎఫ్ ఐ ఆర్)” విధానాన్ని అమలు చేస్తోందని, బాధితులు హత్య,అత్యాచారం,దోపిడీ చోరీ, కిడ్నాప్,మహిళలు, చిన్నారులపై నేరాలు,రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తారు. సంఘటన స్థలంలోనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం ద్వారా ఆధారాలు సేకరణ వేగంగా నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందని ఈ సేవ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని ద్వారా సమయం ఆదా అవడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందుతుందని, ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని 'ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్ ద్వారా మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తామని ఇది ప్రజల నమ్మకాన్ని పెంచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయం. ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకొని న్యాయం పొందాలని, వనపర్తి జిల్లా పోలీసు ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా మరిన్ని వినూత్న సేవలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని ఆత్మకూరు సిఐ తెలిపారు.

## రెండున్నర సంవత్సరాలుగా కాలయాపన

- ఇరుకు రోడ్లతో నానా అవస్థలు
- వెడల్పుకు అడ్డు పడుతున్నా చైర్మన్ భర్త



రిలయన్స్ మాల్ ముందు ఆక్రమణ పరిశీలన చేస్తున్న ఐక్యవేదిక సభ్యులు

**టీ మీడియా, ఏప్రిల్ 7, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డు, పెబ్బేర్ రోడ్డు వెడల్పు ఎక్కడ? ఎప్పుడు? చేస్తారా?.. చెయ్యరా? అధికారులకు ప్రజాప్రతినిధులకు అఖిలపక్ష ఐక్యవేదిక సూటి ప్రశ్న?.రెండున్నర సంవత్సరాలుగా ఒక్క అడుగు ముందుకు వేయలేదు.ఇరుకు రోడ్లతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు, ప్రమాదాలు జరుగుతున్నాయి. మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ ముందు జరిగిన కారు ప్రమాదమే దీనికి సాక్ష్యం. స్వయానా మున్సిపల్ చైర్మన్ భర్త ఎస్ఎల్ఎన్ రమేష్ షాపు ముందు 10 ఫీట్లు ఆక్రమించుకుని వెడల్పుకు అడ్డుపడుతున్నారు. అక్కడి నుండే మొదలు పెట్టండనీ ప్రజలు కోరుతున్నారు.వనపర్తి ప్రజల రోదన అరణ్య రోదనేనా? పట్టించుకునే నాధుడే కరావయ్యాడు. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆరోపించారు.వనపర్తి లో మంగళవారం ఉదయం రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర కారు యాక్సిడెంట్ అయ్యింది. దానికి కారణం రోడ్డు చిన్నగా ఉండడమే. వనపర్తి లో గోపాల్పేట రోడ్డు, చిట్యాల రోడ్డు నుండి రాజీవ్ చౌక్ వరకు గత ప్రభుత్వంలో 80 శాతం పూర్తయిన రోడ్డు వెడల్పు, ఆ తరువాత ముందడుగు వేయలేదు. పట్టణంలో ప్రతినిత్యం రోడ్డు వెడల్పు కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నది నిజం. ఎమ్మెల్యే రెండు సంవత్సరాలుగా రోడ్డు వెడల్పు చేస్తాము అంటూ, వాకింగ్ చేస్తూ చెబుతూ వస్తున్నారు, కానీ ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. కనుక జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే పానగల్ రోడ్డు, పెబ్బేర్ రోడ్డు ను వెంటనే వెడల్పు చేసి వారికి సంపూర్ణ నష్టపరిహారం ఇచ్చి ప్రజలకు మేలు చేయగలరని అభ్యర్థించారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే



**టీ మీడియా ఏప్రిల్ 07పెబ్బేరు**
మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణి కార్యక్రమం లోవనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పెబ్బేరు మండలం రాంపురం గ్రామానికి చెందిన మొగులమ్మ భర్త పెద్ద పెంటన్న సంధ్య భర్త మనోహర్లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందచేశారుఎమ్మెల్యే కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ వర్ధన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి సత్యానారాయణ రెడ్డి భగవంతు నాయుడు రామ్మోహన్ రెడ్డి బాలరాజు యాదవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

- తెలంగాణ తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్‌కు తరలింపు
- రూ.12 చొప్పున కొనుగోలు ,రూ.20 చొప్పున అమ్మకం

**టీ మీడియా ఏప్రిల్, 7, అబ్దుల్లాపూర్?మెట్:**
నిరుపేదలకు పంచాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి డంప్ చేసుకొని పక్క రాష్ట్రాలకు తరలిస్తున్న ముఠా వద్ద నుంచి 300 క్వింటాళ్ల పీడీఎస్? బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అఖిల్ అలియాస్ బాబ్లు, మహమ్మద్ అమీర్ పాషా (30), హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాలలో రేషన్ బియ్యాన్ని తక్కువ రేటుకు సుమారుగా 10 రూపాయల నుంచి 12 రూపాయల చొప్పున కొనుగోలు చేసి బియ్యాన్ని ఆటోలలో నింపి, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, కవాడిపల్లి గ్రామంలో రహస్య ప్రదేశంలో డంపు చేస్తుంటారు. నిల్వ చేసిన బియ్యాన్ని ఛత్తీస్?గఢ్?, ఇతర రాష్ట్రాలకు తరలించి అక్కడ రూ. 18 నుంచి రూ. 20లకు అధిక రేట్లకు విక్రయిస్తున్నారనే.. పక్క సమాచారంతో అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు రేషన్ బియ్యాన్ని డంపు చేస్తున్న స్థలంపై దాడి నిర్వహించారు. ఈ ఘటన మొత్తం 510 సంచులలో సుమారుగా 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం, ఒకటి కంటెనర్ లారీ (టీఎస్? - 02యూసీ -2829), కంటైనర్? వాహనం, (టీఎస్? -12-యు -3751), అశోక్ లేలాండ్ వాహనం (టీఎస్ -12-టీ - 3265), ముగ్గురు డ్రైవర్లు ఆడే రామ్ దాస్ (42), మీర్ ఫుర్కాన్ అలీ ఖాన్(32), జస్వంత్ రే(35) పట్టుకొని, స్వాధీనం చేసుకొని అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రధాన నిర్వాహకుడు అఖిల్ అలియాస్ బబ్లూ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అబ్దుల్లాపూర్?మెట్ ఇన్?స్పెక్టర్? వి. అశోక్?రెడ్డి తెలిపారు.



## శబరిమలలో మహిళలపై ఆంక్షలు సమర్థించిన కేంద్రం

**టీ మీడియా ఏప్రిల్, 7, ఢిల్లీ బ్యూరో:**
శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశానికి సంబంధించి దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఒక నెలలో మహిళలకు మూడు రోజులు అంటరానితనం ఉండి, నాలుగో రోజు అంటరానితనం ఉండదని అనుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి. నాగరత్న వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 గురించి ఆమె ప్రస్తావించారు. అంటరానితనానికి అధిగమించడానికే ఆర్టికల్ 17ను ప్రాథమిక హక్కుగా చేశారని గుర్తు చేసుకున్నారు.శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని 2018లో రద్దు చేసింది ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం. 4:1 మెజారిటీతో ఈ సంచలన తీర్పునిచ్చింది. శతాబ్దాల నాటి ఈ హిందూ మత ఆచారం చట్ట, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దేశ అత్యున్నత న్యాయస్థానంలో దాఖలు అయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం తాజాగా పిటిషన్లపై విచారణ చేపట్టింది. కాగా, అంతకుముందు శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళ ప్రవేశంపై తమ వైఖరిని సుప్రీంకోర్టుకు తెలియజేసింది.

# పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు

- రెండు వారాల్లో పరిష్కరిస్తామని సుప్రీంకు చెప్పిన కేంద్రం

**టీ మీడియా ఏప్రిల్, 7, ఢిల్లీ బ్యూరో:**

దేశవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో సీసీటీవీల ఏర్పాటుకు సంబంధించిన అన్ని సమస్యలను రెండు వారాల్లో పరిష్కరిస్తామని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు తెలిపింది. ఈ మేరకు కేంద్రం తరఫున హాజరైన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, తాను ఈ విషయాన్ని సమీక్షిస్తున్నానని, చాలా పనులు జరుగుతున్నాయని చెప్పారు. తాను స్వయంగా అమికస్ క్యూరీ, హోం సెక్రటరీతో వరుస సమావేశాలు నిర్వహిస్తానని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనానికి అటార్నీ జనరల్? తెలిపారు.



పోలీస్ స్టేషన్లలో పనిచేయని సీసీటీవీలపై దాఖలైన పలు పిటిషన్లతో పాటు సుమోటోగా కేసు స్వీకరించి సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీం ఆదేశాల మేరకు కేంద్ర హోం కార్యదర్శి కూడా కోర్టులో హాజరయ్యారు.

**విచారణను ఏప్రిల్ 28నాటికి వాయిదా**

ఈ విషయంలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో సమావేశాలు నిర్వహించాలని సుప్రీం కోర్టు గతంలో అమికస్ క్యూరీని కోరిందని జస్టిస్ నాథ్ గుర్తు చేశారు. అయితే, అందులో కేంద్రం తరఫున ఒక సెక్రటరీ ప్రాతినిధ్యం వహించడంపై అసహనం వ్యక్తం చేశారు. విచారణ అనంతరం ఈ కేసును ఏప్రిల్ 28నాటికి వాయిదా వేసింది. తదుపరి విచారణ తేదీ నాటికి అమికస్ క్యూరీ ఒక కొత్త స్టేటస్ రిపోర్ట్‌ను దాఖలు చేయాలని, అలాగే కేంద్రం కూడా ఏదైనా అఫిడవిట్‌ను దాఖలు చేయవచ్చని చెప్పింది. ప్రత్యేకంగా అవసరమైతే తప్ప, భవిష్యత్తులో హోం సెక్రటరీ వ్యక్తిగతంగా హాజరు కావలసిన అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది. అంతకుముందు సోమవారం నాటి విచారణ సందర్భంగా కేరళ చాలా మంచి సాఫ్ట్‌వేర్‌ను తీసుకువచ్చిందని, దానిని పూర్తిగా అమలు చేసిందని సుప్రీం ప్రస్తావించింది. కేరళ అనుసరించిన విధానాన్నే పాటించాలని అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలను జారీ చేయవచ్చని అభిప్రాయపడింది. ఇప్పటికే చాలా రాష్ట్రాలు సీసీటీవీలను ఏర్పాటు చేశాయని సుప్రీం కోర్టుకు అమికస్ క్యూరీగా వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే అన్నారు. కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు ఇప్పటికే కేంద్రీకృత డాష్‌బోర్డ్‌లను ఏర్పాటు చేశాయని అమికస్ క్యూరీ తెలిపారు. ఇంకా కేంద్రీకృత డాష్‌బోర్డ్‌లను ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నాయని సోమవారం ధర్మాసనానికి చెప్పారు. మీడియా నివేదికను ఆధారంగా తీసుకున్న తర్వాత, పోలీస్ స్టేషన్లలో పనిచేయని సీసీటీవీల కొరతపై సుమోటో కేసు నమోదు చేయాలని సుప్రీం కోర్టు గతంలో ఆదేశించింది. మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టడానికి దేశవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లు అన్నింటిలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని 2018లోనే ఆదేశించింది. ఈ క్రమంలోనే 2020 డిసెంబర్?లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ)లతో సహా దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు, రికార్డింగ్ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే ప్రతి పోలీస్ స్టేషన్‌లో అన్ని ప్రాంతాలు పూర్తిగా కవర్? అయ్యేలా సీసీటీవీ కెమెరాలు ఉండేలా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీం ఆదేశించింది. అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద, ప్రధాన ద్వారం, లాకప్‌లు, కారిడార్లు, లాబీ, రిసెప్షన్‌తో పాటు లాకప్ గదుల బయట ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయాలని సూచించింది. ఇంకా సీసీటీవీ వ్యవస్థల్లో నైట్ విజన్ సౌకర్యంతో పాటు ఆడియో, వీడియో ఫుటేజ్ కూడా ఉండాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ముఖ్యంగా కనీసం ఒక సంవత్సరం పాటు డేటాను నిల్వ చేయడానికి వీలు కల్పించే వ్యవస్థలను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు న్యాయస్థానం ఆదేశించింది.

# డ్రగ్స్ అడ్డాలపై కొనసాగుతున్న రైడ్స్

- రూ.65 లక్షలు విలువ చేసే మత్తుపదార్థాలు స్వాధీనం

**టీ మీడియా ఏప్రిల్, 7, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు నగరంలో మూడు చోట్లు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు. పెద్ద మొత్తంలో వివిధ రకాల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.65 లక్షలు ఉంటుందని టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు. ఈ మూడు కేసుల్లో ఒక అంతర్‌రాష్ట్ర డ్రగ్ పెడ్లర్‌తో పాటు స్థానిక డ్రగ్ పెడ్లర్, ముగ్గురు సబ్ పెడ్లర్‌లను అరెస్టు చేసినట్లు డీసీపీ తెలిపారు. వివరాల్లోకి వెళితే,



**నగరంలో మూడు చోట్ల ప్రత్యేక డ్రైవ్?**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మొదటి కేసు చిలకలగూడ పోలీసు స్టేషన్ పరిధిలో సాయినిఖిల్ ?యాదవ్ అనే యువకుడిపై నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. ఇతని నుంచి 150 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. రెండో కేసులో సనత్?నగర్?లో అంతరాష్ట్ర డ్రగ్ పెడ్లర్ సింహాచలంను అరెస్ట్ చేశామని తెలిపారు. మూడో కేసు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు చేశామని ఈ కేసులో అబ్దుల్లాపూర్?కు చెందిన అక్షర్ పటేల్, ఆదిత్య వర్ధన్?లను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఇద్దరు నుంచి ఎల్?ఎస్?డీ బ్లాట్స్, ఎస్టేసీ పిల్స్?ను స్వాధీనం చేసుకున్నమని డీసీపీ వైభవ్ గైక్వాడ్ పేర్కొన్నారు.

ఈజీ మనీ కోసం డ్రగ్స్? వ్యాపారం : ఈ మూడు కేసుల్లో నిందితులు తొలుత డ్రగ్స్?కు అలవాటు పడినట్లు చెప్పారు. ఈజీ మనీ కోసం డ్రగ్స్ బిజినెస్ మొదలు పెట్టారని వివరించారు. డ్రగ్స్ కన్స్యూమర్లను కూడా గుర్తించామని అన్నారు. వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

**కేసు నమోదైతే ఉద్యోగంపై ప్రభావం**

తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తోందని డీసీపీ తెలిపారు. డ్రగ్స్ దందా కొనసాగిస్తున్న వారిపై, వినియోగదారులపై ప్రభుత్వం నిఘా పెట్టిందన్నారు. వినియోగదారుల్లో అనేక మంది చదువుకున్నవారు, ఐటీ ఉద్యోగులు, వైద్య వృత్తిలో ఉన్నారు. ఇలా అనేక మంది మత్తుకు అలవాటు పడుతున్నారని చెప్పారు. ఈ తరహా కేసులో పేరు నమోదైతే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు పొందే విషయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. యువత ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంట్లో ఉండే కుటుంబ సంభ్యుల ప్రవర్తనలో తేడా కనిపిస్తే వారిని గమనించాలని సూచించారు. అనుమానం వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయమని తెలిపారు.



## వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సలాన్ని పరిశీలన

**టీ మీడియా ఏప్రిల్, 7, ఉప్పల్:**

ఉప్పల్ నియోజకవర్గంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరైన నేపథ్యంలో మల్లాపూర్ సర్కిల్ 84 సర్వే నెంబరు ఉన్న కాలి స్థలాన్ని ఉప్పల్ తహసిల్దార్ పూల్ సింగం స్థానిక మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి మంగళవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంద పడకల ప్రభుత్వాసుపత్రి మంజూరై నేపథ్యంలోనే ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో ఉండే స్థలంలో నిర్మించాలని ఆలోచనలతో స్థలాలను పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సర్వే నెంబర్ 84 లో ఉన్న ఖాళీ స్థలం ఆస్పత్రి నిర్మాణానికి అనుకూలంగా ఉందని దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం వేణుగోపాల్ మేనేజర్ రోహిత్ రెవిన్యూ అధికారులు స్థానిక డిఆర్ఎస్ నాయకులు వాసు గౌడ్ తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్ ఉస్మాన్ ప్రవీణ్ పాల్గొన్నారు.



## నల్గొండ జిల్లాలో ఘోరప్రమాదం

- విద్యుత్ స్తంభాల ట్రాక్టర్ బోల్తా..ఇద్దరు మృతి

**టీ మీడియా ఏప్రిల్, 7, గుర్రంపోడు :**

నల్గొండ జిల్లాగుర్రంపోడు మండలంలోని ములకపల్లి వద్ద మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మృతులను పోచంపల్లి చెందిన సత్యనారాయణ, సైదులుగా గుర్తించారు. ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొనకుండా తప్పించే ప్రయత్నంలో, సిమెంట్ విద్యుత్ స్తంభాలను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ములకపల్లి సమీపంలో బోల్తా పడటంతో ఈ ప్రమాదం సంభవించింది. ట్రాక్టర్ బోల్తా పడటంతో, ఆ వాహనానికి అమర్చిన ట్రాలీలో ప్రయాణిస్తున్న సత్యనారాయణ, సైదులుల పైకి విద్యుత్ స్తంభాలు కూలిపడ్డాయి. వారిద్దరూ తీవ్ర గాయాలకు గురై, అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

## రేవంత్ రెడ్డికి కేరళ సీఎం

# విజయన్ కౌంటర్

చేయడం అంటే, బీజేపీకి మద్దతు ఇచ్చినట్టు కాదా? కేంద్రంలోని బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా కేరళలో మేం నిర్వహించిన నిరసన కార్యక్రమాలకు కాంగ్రెస్, యూడీఎఫ్ కూటమి నేతలనూ ఆహ్వానించాం. కానీ వాళ్లు మా ఆహ్వానాలను తిరస్కరించారు. యావత్ కేరళ రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై మేం నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లోనూ కాంగ్రెస్, యూడీఎఫ్ నేతలు పాల్గొనకపోవడం దారుణం" అని సీఎం విజయన్ చెప్పారు.

### అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై సంప్రదింపులు

"శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై మేం ఇకపైనా జాగ్రత్తతో కూడిన సంప్రదింపుల వైఖరినే అవలంబిస్తాం. ఎందుకంటే ఆచారాలు, సంప్రదాయాలతో ముడిపడిన ఇలాంటి సున్నితమైన అంశాల్లో కొన్ని షరతులను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. వీటిపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం కంటే పండితులు, మేధావులు, సామాజిక సంస్కర్తలతో చర్చించడం మంచిది" అని ముఖ్యమంత్రి విజయన్ పేర్కొన్నారు.

### సహజ కారణాలతోనే రాష్ట్రంలో వరదలు

"కేరళను కుదిపేసిన ఆకస్మిక వరదలకు మానవ తప్పిదాలే కారణమంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే మ్యాథ్యూ కుజల్ నాధన్ చేసిన ఆరోపణలు తప్పు. ఆ వరదలు మనుషుల వల్ల కాదు, కేవలం సహజ కారణాలతోనే సంభవించాయి. నిపుణులు కూడా ఈవిషయాన్ని స్పష్టంగా గుర్తించారు. సీపీఎం నుంచి వెళ్లిపోయిన సీనియర్ నేత జి సుధాకరన్ (యూడీఎఫ్ అభ్యర్థి - అంబలప్పుజ) మా కూటమి అభ్యర్థిపై, మా ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. బాధ్యతాయుతమైన నేతలు అలా మాట్లాడరు. కాంగ్రెస్‌తో చేతులు కలిపినప్పటి నుంచి జి సుధాకరన్ రాజకీయ ప్రమాణాలను పక్కకు పెట్టి నోరు పారేసుకుంటున్నారు" అని సీఎం విజయన్ చెప్పారు.

# ఇకపై టోల్ ప్లాజాలు క్యాష్ లెస్

- ఏప్రిల్ 10 నుంచి అంతా డిజిటల్‌లోనే!

**టీ మీడియా ఏప్రిల్, 7, ఢిల్లీ బ్యూరో :**

జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి అలర్ట్?! టోల్? ప్లాజాల వద్ద నగదుతో చెల్లింపులు చేస్తున్నారా? ఇకపై టోల్‌ప్లాజాలో నగదు తీసుకోరు. టోల్? ప్లాజాల వద్ద నగదు చెల్లింపులను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు రహదారి రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఏప్రిల్ 10 నుంచి టోల్ బూత్‌ల వద్ద నగదు చెల్లింపులను స్వీకరించబోమని ఉత్తర్వులు జారీ చేసింది. ఫీజు చెల్లింపులకు పూర్తిగా డిజిటల్ లావాదేవీలను మాత్రమే ఉపయోగించాలని భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కు చెందిన ఒక సీనియర్ అధికారి సూచించారు. టోల్‌ప్లాజాల వద్ద రద్దీని తగ్గించడం, ప్రయాణ సమయాన్ని ఆదాచేయడం, రుసుముల వసూళ్లలో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

**టోల్ వ్యవస్థను పూర్తిగా డిజిటల్‌గా మార్చే ఉద్దేశంతో ఈ నిర్ణయం**

కాగా, టోల్ చెల్లింపుల్లో చాలా వరకు ఫాస్టాగ్ ద్వారానే జరుగుతున్నాయి. దాదాపు 98 శాతం లావాదేవీలు ఈ రూపంలోనే జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. అయితే, ఫాస్టాగ్ లేకపోవడం, పనిచేయకపోవడం వంటి కారణాలతో టోల్‌ప్లాజా వద్దకు వచ్చే వాహనాల నుంచి చెల్లించాల్సిన మొత్తాన్నికి రెండింతల ఫీజును తీసుకుంటున్నారు.




అదే యూపీఐ ఆప్షన్ ఎంచుకుంటే 1.25 రెట్లు ఫీజు మాత్రమే వసూలు చేస్తున్నారు. ఇంకా నగదు చెల్లింపులకు అవకాశం ఉండటంతో రసీదు జారీ, చిల్లర సమస్య కారణంగా వాహన రాకపోకల సమయంలో జాప్యం జరుగుతోంది. జాతీయ రహదారుల టోల్ వ్యవస్థను పూర్తిగా డిజిటల్‌గా మార్చే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌హెచ్ఏఐ చెప్పింది.

**దేశవ్యాప్తంగా 1,150 టోల్‌ప్లాజాలు**

ఇటీవల ఫాస్టాగ్? వార్షిక పాస్ విధానంలో 50 లక్షల మంది చందాదారులు నమోదు చేసుకుని అరుదైన మైలురాయిని కూడా చీనాూ× అధిగమించింది. ఈ పాస్ ద్వారా వినియోగదారులు సంవత్సరానికి రూ.3,000 చెల్లించి, గరిష్ఠంగా 200 సార్లు టోల్ ప్లాజాలను దాటి ప్రయాణించవచ్చు. ఆగస్టు 15న ప్రారంభమైనప్పటి నుంచి ఈ పాస్‌ల ద్వారా మొత్తం 26.55 కోట్ల లావాదేవీలు జరిగాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా వివిధ జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై 1,150 టోల్‌ప్లాజాలు ఉన్నాయి.

**టోల్‌ప్లాజాల వద్ద వేచి చూడకుండా త్వరలో కొత్త ఎలక్ట్రానిక్ సిస్టమ్**

అంతకుముందు కొద్ది రోజుల క్రితం జాతీయ రహదారులపై ఉన్న టోల్‌ప్లాజాల వద్ద ఇకపై ఒక్క క్షణం కూడా ఆగాల్సిన అవసరం లేకుండా కొత్త వ్యవస్థను తీసుకువస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. దీనికి సంబంధించిన కొత్త ఎలక్ట్రానిక్ సిస్టమ్ త్వరలో అందుబాటులోకి రానుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వివరించారు. ప్రస్తుతం ఉన్న విధానం తెర మరుగై ఏడాదిలోగా దేశవ్యాప్తంగా అమల్లోకి రానుందని వెల్లడించారు. ప్రస్తుతం 10 ప్రాంతాల్లో ఈ తరహా విధానాన్ని అమలుచేస్తున్నామని చెప్పారు. దాన్ని దేశవ్యాప్తంగా విస్తరించనున్నామని లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు. టోల్ ప్లాజాల వద్ద ఫీజు వసూలు చేసేందుకు నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ కార్యక్రమాన్ని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చింది. ఇది కూడా ఫాస్టాగ్ ద్వారానే పని చేస్తుంది. అయితే, టోల్‌ప్లాజా మీదుగా వెళ్లినప్పుడు వాహనం ఆపాల్సిన అవసరం లేకుండానే యూజర్ బ్యాంక్ అకౌంట్ నుంచి ఫీజు ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది.

# వలస కార్మికులకు కేంద్రం ఊరట

- 5కిలోల గ్యాస్ సిలిండర్ల సరఫరా రెట్టింపు

**టీ మీడియా ఏప్రిల్, 7, ఢిల్లీ బ్యూరో:**

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దేశంలో గ్యాస్ లభ్యత తగ్గిన నేపథ్యంలో వలస కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. వలస కార్మికులను దృష్టిలో పెట్టుకుని 5 కిలోల ఫ్రీ ట్రేడ్ ఎల్?పీజీ (ఎఫ్?టీఎల్) సిలిండర్ల సరఫరాను రెట్టింపు చేసింది. కార్మికులకు సిలిండర్ల సరఫరాను రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ మేరకు రాష్ట్రాలకు పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ మిత్తల్ లేఖ రాశారు. గతంలో ఈ పరిమితి 20 శాతం వరకే ఉండేది. ఇప్పుడు ఆ పరిమితిని సరఫరాను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాలను నీరజ్ మిత్తల్ కోరారు. వలస కార్మికులకు గతంలో అందించిన సగటు సరఫరాను ఆధారంగా తీసుకుని ఈ కొత్త కోటా అమలు కానుందని తెలిపారు. అదనంగా అందించే 5 కిలోల సిలిండర్లను రాష్ట్ర ప్రభుత్వాలు, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ విభాగాల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు. వర్షాకాలంలో గ్యాస్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు పెట్రోలియం శాఖ కార్యదర్శి మిత్తల్ స్పష్టంచేశారు. ఇండియాన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్?, హిందుస్థాన్ పెట్రోలియం వంటి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల సహకారంతో ఈ ప్రక్రియను అమలు చేయనున్నారు.




**మార్కెట్ ధరలకే**

14.2 కిలోల సబ్సిడీ సిలిండర్లతో పోలిస్తే, ఈ 5 కిలోల ఎఫ్?టీఎల్ సిలిండర్లు మార్కెట్ ధరలకే లభిస్తాయి. వీటిని కొనుగోలు చేయడానికి అడ్రెస్ ప్రూఫ్ అవసరం లేకుండా, చెల్లుబాటు అయ్యే ఐడీతో ఎల్?పీజీ డిస్ట్రిబ్యూటర్ వద్ద పొందవచ్చు. ఎల్?పీజీ సమస్య తలెత్తినప్పటి నుంచి 5 కిలోల సిలిండర్?కు ఆదరణ పెరిగిందని ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మొత్తంగా, వలస కార్మికులకు ఇంధన భారం తగ్గించడమే లక్ష్యంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**'సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదు'**

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల మధ్య కూడా పెట్రోల్, డీజిల్, ఎల్?పీజీ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు ఆందోళనకు గురికాకుండా అధికారిక సమాచారం మీదే ఆధారపడాలని సూచించింది. ఎల్?పీజీ బుకింగ్ కోసం వినియోగదారులు డిజిటల్ పద్ధతులను వినియోగించాలని ప్రభుత్వం కోరింది. అవసరం లేకుండా డిస్ట్రిబ్యూటర్ల వద్దకు వెళ్లకుండా ఉండాలని సూచించింది. గృహ వినియోగ ఎల్?పీజీతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలకు సరఫరాను ప్రాధాన్యంగా కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది. మరోవైపు ఎల్?పీజీ, పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని ఆయిల్ కంపెనీలు కూడా స్పష్టం చేశాయి.

**అదనపు చర్యలు**

ఎల్?పీజీ డిమాండ్ తగ్గించేందుకు కిరోసిన్, బొగ్గు వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను అందుబాటులోకి తెచ్చారు. పట్టణాల్లో బుకింగ్ గ్యాప్‌ను 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు పెంచారు. రాష్ట్రాలకు పీఎన్?జీ కనెక్షన్ల విస్తరణపై సూచనలు ఇచ్చారు. తాజా గణాంకాల ప్రకారం సుమారు 51 లక్షల గృహ ఎల్?పీజీ సిలిండర్లు సరఫరా అయ్యాయి. ఆన్‌లైన్ బుకింగ్‌లు 95 శాతానికి చేరగా, డెలివరీ సమయంలో ధృవీకరణ విధానాలు పెంచి అక్రమ వినియోగాన్ని తగ్గిస్తున్నారు.

**బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు**

ఇదిలా ఉండగా ఎల్?పీజీ నిల్వ చేసి అక్రమంగా విక్రయించే వారిపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. మార్చి నుంచి ఇప్పటివరకు 50 వేలకుపైగా సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఎల్?పీజీ పంపిణీదారులకు 1400కుపైగా నోటీసులు జారీ చేశారు. 36 డీలర్‌షిప్‌లను సస్పెండ్ చేశారు. కాగా, దిల్లీ పోలీసులు 17 ప్రాంతాలపై దాడులు చేశారని, 76 గ్యాస్ ఏజెన్సీలు, నిల్వ కేంద్రాలను తనిఖీ చేశాయని కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది. ఇక ఎల్?పీజీ డిమాండ్‌ను నియంత్రించేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. రిఫిల్ గ్యాప్‌ను పెంచడం, కమర్షియల్ ఎల్?పీజీ సరఫరాను 70 శాతానికి పరిమితం చేయడం, చిన్న సిలిండర్ల వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు అమలు చేస్తున్నారు.

# నాతో పాటు 1.40 కోట్ల మంది ప్రాణత్యాగానికి సిద్ధం

మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వ అనుబంధ వార్తా సంస్థ మెహర్ వెల్లడించింది.

### దాడులు ఉద్ధృతం చేసిన ఇరాన్

మరోవైపు, ఇరాన్ సైతం ప్రతీకార దాడులు ఉద్ధృతం చేసింది. ఇజ్రాయెల్‌పై క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించింది. ఇరాన్ క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు అడ్డుకుంటున్నాయని ఐడీఎఫ్ పేర్కొంది. ఇజ్రాయెల్‌లోని హైఫాపై ఆదివారం ఇరాన్ జరిపిన క్షిపణి దాడిలో మరణించిన నలుగురిలో ఫిలిప్పీన్స్ మహిళ కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. సిరియా రాజధాని డమాస్కస్, పరిసర ప్రాంతాల్లో పేలుళ్లు వినిపించాయి. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను ఇజ్రాయెల్ సైన్యం కూల్చివేయడం వల్లే పేలుళ్లు వినిపించినట్లు సిరియా ప్రభుత్వ టీవీ నివేదించింది. సెంట్రల్ ఇజ్రాయెల్‌లో ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం జరిగినట్లు ఇజ్రాయెల్ మీడియా పేర్కొంది. ఉత్తర ఇజ్రాయెల్‌లోని పట్టణాలపై రాకెట్ దాడులు చేసినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది.

ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి!

ఇదిలా ఉండగా, గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపైనా ఇరాన్ దాడులు చేస్తోంది. కొత్తగా క్షిపణులు దూసుకురావడంతో బహ్రెయిన్‌లో సైరన్లు మోగాయి. సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తమ ప్రజలను బహ్రెయిన్ ప్రభుత్వం కోరింది. ఇరాన్ నుంచి వస్తున్న క్షిపణులు, డ్రోన్లను అడ్డుకుంటున్నట్లు యూఏఈ వెల్లడించింది. సౌదీ అరేబియా, బహ్రెయిన్ దేశాలను అనుసంధానించే కీలకమైన వంతెనను నిరవధికంగా మూసివేశారు. సౌదీ అరేబియాలోని తూర్పు ప్రావిన్స్‌ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు చేసే అవకాశం ఉన్నందున ముందుజాగ్రత్తగా వంతెనపై రాకపోకలను నిలిపివేసినట్లు తెలిసింది. 25 కిలోమీటర్ల పొడవున్న ఈ వంతెన సౌదీ అరేబియా, బహ్రెయిన్‌లను కలిపే ఏకైక రహదారి మార్గం. మరోవైపు, తాము 18 డ్రోన్లు అడ్డుకున్నట్లు సౌదీ అరేబియా వెల్లడిచింది. జుబైల్‌లోని పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌పై ఇరాన్ దాడి చేసినట్లు సౌదీ మీడియా వెల్లడించింది. జోర్డాన్‌లోని అఖాబా నగరంలో భారీ పేలుళ్లు వినిపించాయి.